అర్హత పరీక్షకు 750 మంది హాజరు

- స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన
- గుండా మనోహర్
- ఎంపికైన 150 మంది విద్యార్థులకు 50 రోజుల రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి ఉన్నత విద్యా అవకాశాలు అందించాలనే దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన లభించిందని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం ఈ అర్హత (స్క్రీనింగ్) పరీక్షను నిర్వహించినట్లు ఆయన వివరించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి, 50 రోజులపాటు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు, వారికి మంచి పౌష్టికాహారం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని స్థానిక మాడ్రన్ స్కూల్‌లో ఈ స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించగా, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచిఐదుగురు విద్యార్థులు చొప్పున మొత్తం 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు -మిగతా4లో..

భూత్పూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేయాలి

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 10, ప్రభాతవార్త: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి భూత్పూర్ మున్సిపాలిటీపై భూత్పూర్ జెండా నెగురవేయాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 12న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆల మాట్లాడుతూ త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ అధికారం చేపడుతుందని, భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీ బీఆర్ఎస్‌కే దక్కే విధంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించి విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణ, మొల్గర నర్సింహ్మగౌడ్, సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం ప్రేమ్ కుమార్, రాచూరి చంద్రమౌళి, నరేష్‌గౌడ్, మొహ్మద్ సాధిక్, మూష బాలస్వామి, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, రామకృష్ణ, అన్నాసాగర్ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి, గొడుగు వెంకటరాజు, గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం భీమస్వామి, సత్తూర్ తిరుప తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

రూ.1,000 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే

- పట్టణ సుందరీకరణే ప్రధాన లక్ష్యం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాల కాల వ్యవధిలో రూ.1,000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణ సుందరీకరణే ప్రధాన లక్ష్యమని, పట్టణంలోని ప్రతి వార్డుకు నూతన సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్‌తో పాటు హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసి సుందరీకరంగా మారుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో నూతన సీసీ రోడ్లతోపాటు నూతన బోర్‌ను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ లోపల చందాయపల్లి ఆంజనేయ స్వామి గుడి రహదారికి మరమ్మతులు చేయిస్తానని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. -మిగతా4లో..

సంక్రాంతి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

- పండుగ సెలవులే దొంగలకు అవకాశం
- పోలీసుల సూచనలు తప్పనిసరి పాటించాలి
- కొత్తవారి కదలికలపై నిఘా
- ప్రజల సహకారంతోనే చోరీలకు చెక్
- వనపర్తి జిల్లా ఎస్పీ సునితరెడ్డి

వనపర్తి, జనవరి 10 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండటంతో చాలా మంది కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి హెచ్చరించారు. పండుగల సమయంలో చోరీలు, ఆస్తి నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీపెంచామని తెలిపారు. అయితే పోలీసుల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత కూడా అత్యంత కీలకం అని ఎస్పీ స్పష్టం చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే ప్రజలు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలి..(మీ భద్రత – మీ చేతుల్లోనే) దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. మీరు ఇంట్లో లేని సమయంలో ఇల్లు గమనించేందుకు నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని కోరాలి. కాలనీలు, ఇళ్లు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరం. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో వదిలివేయరాదు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి –రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో వదిలి వెళ్లకుండా వెంట తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైటు వెలిగేలా ఉంచాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చేలా చూడాలి. టైమర్ లైట్లు, మోషన్ సెన్సర్ లైట్ల వినియోగం చాలా ఉపయుక్తం. చెత్త, న్యూస్ పేపర్లు, పాలప్యాకెట్లు ఇంటి ముందు పేరుకుపోకుండా జాగ్రత్త. విలువైన ఆభరణాలు, నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమం. బ్యాగుల్లో నగలు, డబ్బు తీసుకెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. డోర్‌లకు సెంట్రల్ లాకింగ్, హై సెక్యూరిటీ లాక్స్ వాడాలి. సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలి –డివిఆర్‌ని రహస్య ప్రదేశంలో ఉంచాలి. హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా మొబైల్ నుంచే ఇంటిని లైవ్‌గా చూడవచ్చు. సొంత ఇళ్లకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వంద్వ భద్రత ఇస్తుంది. పాత తాళాలు, బలహీన గ్రిల్స్ ఉన్న ఇళ్లు దొంగల లక్ష్యం అవుతాయి – అప్రమత్తం కావాలి. కాలనీల్లో గస్తీకి ప్రజలు సహకరించాలి. అనుమానాస్పదవ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సోషల్ మీడియాలో మీ ప్రయాణ సమాచారాన్ని ముందుగా షేర్ చేయరాదు. కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసి వాచ్‌మెన్, సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలి. అత్యవసర సమాచారం కోసం డయల్ 100, లేదా వనపర్తి పోలీస్ వాట్సాప్ నెంబర్ 6303923200 ను సంప్రదించండి.

ఉపాధి హక్కును కాలరాస్తున్న బీజేపీ

- ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి
- మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదు
- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ డిమాండ్

4

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

అంధుల జీవితం నేటి సమాజానికి ఆదర్శం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జనవరి 10, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోనీ బాల భవన్‌లో ఘనంగా డాక్టర్ లూయీ బ్రెయిలీ 217 జయంతి వేడుకలు నిర్వహించారు. శనివారం డాక్టర్ లూయీ బ్రెయిలీ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ లూయీ బ్రెయిలీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేటి సమాజంలో చిన్నచిన్న సమస్యలను తలకిమించిన భారంగా భావిస్తూ వాటిని ఎదుర్కోలేక తనువు చాలిస్తున్న ఎంతోమంది యువతకు అంధుల జీవితాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు. రెండు కళ్ళు కనిపించకపోయినా ఆరు చుక్కల లిపితో అక్షరాలను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. అంధులకు జీవితాన్ని ఇచ్చిన లూయీ బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అంధుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే మీ వ్యక్తిగత సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం అందుల ఉపయోగంగా ఉండే స్టిక్స్ కోసం డాక్టర్ వినయ్ కుమార్ 20వేల రూపాయల చెక్కును అందజేశారు. అదేవిదంగా డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అందులకు ఎమ్మెల్యే చేతులమీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీనుముదిరాజ్, శ్రీమన్నారాయణ, తుమ్మల నర్సింహులు, మాజీ సర్పంచ్లు రఘువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, గద్వాల డాక్టర్లు, ఆంధుల పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న, నాయకులు గోవిందు ప్రభాకర్ గౌడ్ షుకుర్, గంట రమేష్, రిజ్వాన్, ధర్మనాయుడు, రామాంజనేయులు, లక్ష్మన్న దౌలన్న, వీరేష్, శంకర్, శ్రీనివాస్ యాదవ్ , మధు, గువ్వల గోపాల్, ఆంజనేయులు, రామకృష్ణ, మోహన్ యాదవ్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

మట్టి కోసం అనుమతులు తప్పనిసరి

ధర్నా చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్

చిన్నచింతకుంట, జనవరి 10 ప్రభాతవార్త : మండలంలో మట్టి తరలింపుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు. ఆదివారం ఉంద్యాల గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు నర్వ మండలం లంకాల శివారులోని ఓ రైతు పొలంలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. తమ మట్టి ట్రాక్టర్లను పోలీసులు అడ్డుకోవడంపై గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ధర్నా సమాచారం అందుకున్న తహసిల్దార్ ఎల్లన్న ,ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడుతూ మట్టి తరలింపుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని వారు తెలిపారు. మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలుపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. గ్రామ సర్పంచ్ కోట్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ యోనా ఉన్నారు.

వివేకానందుడి బోధనలు ఆదర్శనీయం

ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

దామరగిద్ద, జనవరి 10 ప్రభాతవార్త : ఈశ్వర నియుక్త మహాపక్త, వేదాంత శిరోభూషణ, దేశభక్త సార్వభౌమ అని కీర్తించబడిన శ్రీ స్వామి వివేకానందుడి బోధనలుమనందరికీ ఆదర్శనీయమని జీవన్ముక్తేశ్వర మఠం గ్రామ అధ్యక్షుడు బసప్ప, సర్పంచ్ తిరులమ్మ భగవంతు, మాజీ సర్పంచ్ బాలప్ప అన్నారు. శనివారం మండలంలోని మద్దెల బీడు గ్రామ శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీస్వామి వివేకానంద 164వ జయంతి (తిథిప్రకారం) ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు భారతదేశ ఔన్నత్యాన్ని హైందవ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేటి యువతరం ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఉదయం నగర సంకీర్తన, సుప్రభాత సేవ, మంగళ హారతి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ స్వాములు, మాజీ సర్పంచ్ బాలప్ప, మాజీ ఎంపిటిసి గోపాల్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, అంజప్ప, నరసింహులు, తిరుమలేష్, మోహన్ వెంకటప్ప, సాయిరెడ్డి, స్వాములు శేఖర్, ఆనంద్, సుభాష్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

సిఐ అప్పయ్య ఔదార్యం

- బీద కుటుంబానికి అండగా నిలిచిన మహబూబ్‌నగర్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న మహబూబ్‌నగర్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి10 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌పరిధిలో శనివారంచోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో, కృష్ణవేణి అనే బీద మహిళ కుటుంబం సర్వస్వాన్ని కోల్పోయింది. కృష్ణవేణి భర్త ఆంజనేయులు గతంలో మృతి చెందగా, ఆమె కూలి పనులు చేస్తూ అద్దె ఇంట్లో జీవనం సాగిస్తోంది. ఆమెకు 9వ తరగతి చదువుతున్న ఒక కుమారుడు ఉన్నాడు. శనివారం ఉదయం దేవునికి దీపం పెట్టి కూలి పనికి వెళ్లిన సమయంలో, ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఆమె నివాసం నుండి ఒక్కసారిగా పొగలు, మంటలు రావడంతో ఇరుగుపొరుగు వారు గమనించి వెంటనే పోలీసులకు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందగానే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తమ సిబ్బందితో కలిసి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని, ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా, ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామాగ్రి ఇతర గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. ఈ పరిస్థితిని గమనించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి కట్టుకునేందుకు బట్టలు, నెల రోజుల పాటు తినేందుకు సరుకులు, వండుకునేందుకు అవసరమైన వంట పాత్రలను డిఎస్పి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించి ఆదుకున్నారు. ఆయన చూపిన ఈ మానవీయ సహకారానికి జిల్లా ఎస్పీ డి.జానకి స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో పల్లె నుంచి

ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు

- విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జనవరి10 ప్రభాతవార్త: క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొ న్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుఢ్యం లభిస్తుందని ఆయన తెలిపారు. క్రికెట్ ఆడుతూనే నాగర్‌కర్నూల్‌లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్నతల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆటఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కమిషనర్ తో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు

అమరచింత జనవరి 10, ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ నాగ రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ, అమరచింత మున్సిపల్ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేకమార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారు లు సంక్రాంతి పండుగకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ జమ చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రాజు, మహంకాళి ప్రభాకర్, హరికృష్ణ, తిప్పన్న, కాకి శీను, ప్రేమ్ కుమార్, చిన్న, కథలప్ప, రాజశేఖర్, బాలకృష్ణ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ కాలచక్ర మహాయజ్ఞానికి విరాళం

విరాళాన్ని అందజేస్తున్న నోబుల్ స్కూల్ శ్రీనివాస రెడ్డి

గద్వాల జనవరి 10,ప్రభాతవార్త: విశ్వ శాంతి మహాయజ్ఞాన్నికి తన వంతు సహాయంగా స్వామి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానందకు 50,000/ వెయ్యిల రూపాయలను నోబుల్ స్కూల్ శ్రీనివాస్‌రెడ్డి ధర్మకార్యానికి అందించారు. గద్వాలలో శ్రీకృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా నోబుల్ స్కూల్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి శనివారం విశ్వశాంతి మహా యజ్ఞానికి తన వంతు సహాయసహకారాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకుకు స్వామి వారి ఆశీస్సులు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు స్వామి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి, బిజ్వరం సత్యారెడ్డి , మీర్జాపురం రామచంద్ర రెడ్డి,అఫ్సర్ పాషా, మేడికొండ ఈరన్న గౌడు, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

శ్రీవాణి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

శ్రీవాణి పాఠశాల లో భోగిమంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

ఆత్మకూర్ జనవరి 10, ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో శనివారం రోజు ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి అలేఖ్య ద్వితీయ బహుమతి అలకనందలు గెలుపొందినట్లుగా పాఠశాల అడ్వైజర్ టీజే విశ్వేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలతో పాటుగా సంక్రాంతి పండుగ విశిష్టతను డీజే విశ్వేశ్వర విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. మకర సంక్రాంతి రోజు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ పండుగ విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టమైన భోగి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే భోగి మంటలను ఏర్పాటు చేసే విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లతా గంగాధర్, తిరుమలేష్, శిరీ, రాదామని, నాగలక్షి్మ, తదితరులతోపాటుగా పలువురు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆత్మకూర్ జనవరి 10, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శనివారం రోజు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు ఎనిమిది లక్షల 50వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వముగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను మంజూరి చేయడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ఆయన అన్నారు. గడిచిన నెల రోజులుగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి కోసమే ఎదురుచూస్తున్న నేపథ్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లుగా ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు బాలకృష్ణాపూర్ సర్పంచ్ సత్తన్న తో పాటుగా వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్, మాసన్న, దామోదర్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

వార్డు విభజనలో రాజకీయ కోణం తగదని కమిషనర్‌కు వినతి

నారాయణపేట, జనవరి 10 ప్రభాతవార్త : నారాయణపేట పట్టణంలో వార్డు పునర్విభజన ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వార్డు నెంబర్ 14లో అదనంగా ఉన్న ఓటర్లను, సరైన విధానం పాటించకుండా వార్డు నెంబర్ 13లో కలపడం జరిగిందని బండి ఆనంద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ కమిషనర్ నరసయ్యకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గత ప్రభుత్వ ప్రతినిధులు రాజకీయ కోణంలో ఆలోచించి ఎటువంటి పారదర్శకత పాటించకుండా ఈ మార్పులు చేసినట్లు ఆరోపించారు. వాస్తవానికి రెండో వార్డు ప్రతిపాదనలో బూతుల సంఖ్యను పెంచి సమస్యను సరిచేయాల్సి ఉండగా, రాజకీయ లబ్ధి కోసమే ఒక వార్డులో ఓటర్లను పెంచి, మరొక వార్డులో తగ్గించడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్లు ఆ వార్డులోనే పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను బండి ఆనంద్ కోరారు. ఈ అంశంపై న్యాయ సమ్మతమైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం

సమావేశంలో పాల్గొన్న పెన్షనర్స్

మక్తల్ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త : మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో మక్తల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 52మంది సభ్యులు పాల్గొని, తమ సమస్యలను వివరించుగా, వాటిని పరిష్కరిస్తామని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం,బి. భాస్కర్ తెలిపారు. వారు మాట్లాడుతూ పెన్షనర్స్‌కు రావలసిన పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్‌ను అందించాలని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 42 మంది పెన్షనర్స్ వారికి రావలసిన బెనిఫిట్స్ అందక, మరణించారని ఆవేదన వ్యక్తపరుస్తూ, వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి, ప్రభుత్వం వెంటనే పెన్షనర్స్ కు రావలసిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సి, ఉచిత ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. పెన్షనర్స్ అందరికీ వారి లైఫ్ పర్సనల్ డీటెయిల్స్ బుక్ లెట్ కాపిని అధ్యక్ష, కార్యదర్శులు అందించారు. పెన్షనర్స్ అందరికి లైఫ్ సర్టిఫికెట్ అందించాలని, ఐటీ ఫార్మ్స్ సబ్మిట్ చేయాలని వారు తెలిపారు. తులిసప్ప 79వ జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి. సజ్జన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్, అరుణ, సుజాత, విద్యావతి, నర్సమ్మ,సయ్యద్ మౌలాన, నారాయణరెడ్డి ,రాములు, తిప్పారెడ్డి, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, జనార్ధన్ , సిద్ది రాములు,52 మంది సభ్యులు పాల్గొన్నారు.

అంధకారంలో చిన్నంబాయి సంత!

సంత సమస్యల పరిష్కారంలో సర్పంచ్ నిర్లక్ష్యం

పైపు లీకేజ్ తో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

సంతలో వెలగని ఐమాస్ట్ లైట్లు

చిన్నంబావి, జనవరి 10 ప్రభాతవార్త : చిన్నంబాయి మండల కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించడంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు నిండా నిరక్ష్యం నెలకొంది గత రెండు ఏళ్ళుగా గ్రామంలో నెలకొన్న మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీనీ గత సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ కానీ, పంచాయతీ కార్యదర్శి సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం ప్రదర్శిస్తున్నారు. చిన్నంబావి చౌరస్తాలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది, అలాగే వీరు దీపాల కొరత కూడా ఉండడం తో ప్రతి గురువారం నిర్వహించే సంతలో వ్యాపారులు ప్రజలు చీకటిలోనే నిత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తూ పలు ఇబ్బందులు పడుతున్నారు. సంత కోసం వచ్చే వ్యాపారులకు కనీసం తాగునీటి సరఫరా కూడా చేయడం లేదు. సంతలో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్లు కూడా వెలగక పోవడంతో చిక్కటిలో సంతను నిర్వహిస్తున్నారు. వీధులలో విద్యుత్ సరఫరాకు అడ్డుగా చెట్ల కొమ్మలు ఉండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటుంది. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ దృష్టికి, అధికారులకు సూచించిన పట్టించుకోకపోవడంతో మండల కేంద్రమైన గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు.

తపోవన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ముగ్గుల పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేత ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

దేవరకద్ర,జనవరి 10 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం దోకూర్ సమీపంలోని తపోవన్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి, మకర సంక్రాంతి సందర్భంగా విద్యార్థులచే ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఆపాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్‌రెడ్డి ఘనంగా జరిపించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా పల్లె సంస్కృతిని భావితరాలకు తెలిపే ప్రతిబింబాలే పండుగలని ప్రిన్సిపల్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో సంక్రాంతి ముగ్గులు విద్యార్థిని విద్యార్థులు గోదాదేవి, హరిదాసు, వేషధారణలో ఆకట్టుకున్నాయి. అనంతరం భోగి మంటలు ఏర్పాటు చేసి, విద్యార్థులంతా చుట్టు తిరుగుతూ క్రీడలు చేస్తూ సందడి చేశారు. ఆ పాఠశాల ఆవరణలో అందమైన ముగ్గులు వేసి,పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి సంక్రాంతి పండుగ నాటి తరం నుండి పండుగలు జరుపుకునే విశిష్టతను విద్యార్థులకు గుర్తు చేశారు. తదనంతరం ముగ్గుల పోటీలో మొత్తం 42 జట్లకు గాను మొదటి బహుమతి దీక్షిత టీం, రెండో బహుమతి సాయివర్ష టీం, మూడో బహుమతి జోష్ణ టీంకు రాగా, మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి నేహా టీం, రెండో బహుమతి కీర్తి టీం, మూడో బహుమతి మేఘ వర్షా టీం, ప్రాథమిక పాఠశాల విభాగంలో ప్రణీత టీం, రెండో బహుమతి అక్షర టీం, మూడో బహుమతి రిషిత టీంకు పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాషా, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, సబిహ, ఉమా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, భార్గవి ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఆత్మకూరు మాజీ సర్పంచ్

రాష్ట్ర మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ అనిల్ కుమార్ గౌడ్ దృశ్యం

ఆత్మకూర్ జనవరి10,ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ మాజీ సర్పంచ్ బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్ తదితరుల నేతృత్వంలో మాజీ సర్పంచ్ వల్లబ్దాస్ లావణ్య అనిల్ కుమార్ గౌడ్ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పట్టణంలో బిజెపికి భారీగా గండిపడినట్లు అయింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆత్మకూర్ పట్టణంలో ఈసారి ఎలాగైనా మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆదేశించినట్లుగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ప్రభాతవార్తకు తెలిపారు. గతంలో ఆత్మ కొరకు సర్పంచ్ గా పని చేయడమే కాకుండా మాజీ ఎంపీటీసీగా కూడా గెలుపొందిన వల్లబ్దాస్ లావణ్య అనిల్ కుమార్ గౌడ్ బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కాంగ్రెస్ పార్టీకి బలమైన వర్గం తోడైనట్లుగా ఉంటుందని అహమతుల్లా అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చార్ట్ ఏ విధంగా పథకం ప్రకారం కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తూ క్రమేపి బలం పెంచుకోవడంపై పలువురు వింతగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులుగా పలువురు రంగంలో ఉన్నట్లుగా ప్రచారం కొనసాగిస్తున్న నేపథ్యంలో బిజెపి నుండి కాంగ్రెస్లో చేరిన వల్లబ్దాస్ లావణ్య అనిల్ కుమార్ గౌడ్ సైతం అవకాశం వస్తే మున్సిపల్ చైర్మన్ పదవికి కూడా పోటీ పడవచ్చనే ప్రచారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుండడం విశేషం. మాజీ సర్పంచ్ అనిల్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు ప్రధానంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు మంతనాలు జరిపి రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయించి పార్టీలో చేర్పించినట్లుగా తెలిపారు.

భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులదే

వనపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి, కె విజయ రాములు

సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

అమరచింత జనవరి 10,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం తోపాటు భూమికోసం భుక్తి కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టు లేనని వనపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి విజయరాములు అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఈనెల 18న ఖమ్మంలో జరిగే సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ రాములు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాలు పంచిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందని ఆయన అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం అమలు కోసం పార్లమెంటులో ఉభయ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే అప్పటి యూపీఏ ప్రభుత్వం అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులకు సంబంధించిన కార్మికుల కోడులను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలు అమలు చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 18న కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సాహాలు ఖమ్మం పట్టణంలో జరుగుతున్నాయని ఈ కార్యక్రమానికి భారీగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి భాస్కర్, సిపిఐ అమరచింత పట్టణ కార్యదర్శి రవీందర్, శ్యాంసుందర్, తిరుపతయ్య, కథలప్ప, నిసర్, లక్షి్మనారాయణ, ఇజ్రాయిల్, సౌలు, సత్తెమ్మ, కళావతి, ప్రమీల, పద్మావతి, భారతి, గీతమ్మ, ఎం రఘు, అంజి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన

అలంపూర్ జనవరి 10, ప్రభాతవార్త :అలంపూర్ మండలం పరిధిలోని లింగనవాయ్, క్యాతుర్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు ప్రభుత్వ పథకాలు మరింత పారదర్శకంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రైతులకు వివరించారు. భూమి కలిగిన ప్రతి రైతుకు 14 అంకెలతో కూడిన ప్రత్యేక గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడీ) అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆధార్‌ను పోలిన గుర్తింపును రైతులకు అందించడం లక్ష్యంగా డిజిటలైజేషన్ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం గత ఏడాది మే 5న ప్రారంభించింది. రైతులు తమ ఆధార్ కార్డు నంబర్‌ను అందిస్తే ఫార్మర్ రిజిస్ట్రీలో వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తారు. అలాగే ఈ ప్రక్రియను మీసేవ కేంద్రాల ద్వారా కూడా నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఆధార్ నంబర్‌కు లింక్ అయి ఉన్న మొబైల్ ఫోన్‌కు మూడుసార్లు ఓటీపీలు వస్తాయి. ఈ ఓటీపీలను సంబంధిత అగ్రిస్టాక్ వెబ్‌సైట్ లో నమోదు చేస్తే 14 అంకెల ఫార్మర్ ఐడీ రూపొందుతుంది. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఎందుకు ?రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీని అమలు చేస్తోంది. రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా మీసేవ కేంద్రాలను సంప్రదించి ఆధార్ కార్డు, భూ సంబంధిత పత్రాలు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ ఫోన్‌ను తమ వెంట తీసుకెళ్లాలి అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే రైతులు తప్పనిసరిగా మీసేవ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోకపోతే కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమయ్యే అవకాశం ఉందని రైతులుఈవిషయంలో నిరక్ష్యం చేయవద్దు అని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తైన అనంతరం ప్రతి రైతుకు ఒక యూనిక్ గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందన్నారు . ఈ ఫార్మర్ ఐడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణాలు పొందేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఫార్మర్ ఐడీ లేకుంటే కేంద్ర ప్రభుత్వం అందించే ఏ పథకానికైనా అర్హత ఉండదని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. నాగార్జున రెడ్డి, క్యాతుర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాఘవరెడ్డి,సీఈఓహుస్సేన్ పీరా, విస్తరణ అధికారులు మానస, నీలిమ,గ్రామ సర్పంచ్‌లు హరికృష్ణ, చంద్రకళ, ఉప సర్పంచులు సురేష్ రెడ్డి,పా వని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన కార్యక్రమం

ఘనంగా బాసు హనుమంతు నాయుడు జన్మదిన వేడుకలు

బాసు హనుమంతును గజమాలతో సత్కరిస్తున్న బి ఎస్ కేశవ్

గద్వాల జనవరి 10, ప్రభవార్త: జిల్లా కేంద్రంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ఆధ్వర్వంలో గద్వాల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం బాసు హనుమంతు స్వగృహంలో పలుమండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు అభిమానులు బాసు హనుమంతు నాయుడుకు శాలువా కప్పి భారీ గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ హనుమంతు నాయుడు భవిష్యత్తులో అనుకున్నది సాధిస్తూ , రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్ రంజిత్ ,శ్రీనివాస్ రెడ్డి, మహేష్, జనార్దన్ రెడ్డి , జయకృష్ణ, రాంచందర్ , మధు, మెకానిక్ మధు, కమ్మరిరాము, వడ్డేకృష్ణ, జయసింహా , మాస్ పెయింటర్ రామ్ , కేశవ్, హరి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చదువుతో పాటు ఆర్థికంగా ఎదగాలి

మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ పై అవగాహన

అమరచింత జనవరి 10, ప్రభవార్త: మహిళలు చదువుతో పాటు ఆర్థికంగా ఎదగాలని అమరచింత మునిసిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. శనివారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఓబి ఆర్పి లకు, ఆర్పీల కు ఉల్లాస్ అక్షరస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 15 ఏళ్ల నుండి వయోజనుల వరకు ప్రతి ఒక్కరూ అక్షరస్యత కలిగి ఉండాలని ఆయన అన్నారు. గ్రామాలలో చదువుకోని వారిని ఓబి ఆర్ పి, సీఆర్పీలు గుర్తించాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా కోఆర్డినేటర్ యువరాజు, అడల్ట్ ఎడ్యుకేషన్ సిఆర్పిలు ప్రశాంతి, ఉషా పాల్గొన్నారు.

సాంఘిక ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు లాంటివి

నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి భాస్కర్

నూతన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

అమరచింత జనవరి 10, ప్రభవార్త: సాంఘిక ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు లాంటివని నాస్తిక సమాజం వనపర్తి జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. నాసిక సమాజం 2026 నూతన క్యాలెండర్ ను కమ్యూనిస్టు నాయకులతో కలిసి శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో విడుదలచేశారు. ఈకార్యక్రమానికి సిపిఎం సిపిఐ మాస్ లైన్ నాయకులు హాజరయ్యారు. సమాజంలో నానాటికి పెరిగిపోతున్న దరిచేరనీయ వద్దని ఆయన సూచించారు. నాస్తిక సమాజం విడుదల చేసిన క్యాలెండర్ను ప్రజలు పరిశీలిస్తే ఈ సమాజానికి ఎలాంటి ఉపయోగముందో తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాకప్ వామపక్ష పార్టీల నాయకులు అబ్రహం

గోపాల్ దిన్నే అభివృద్ధికి సహకరించండి: సర్పంచ్

వీపనగండ్ల. జనవరి 10, ప్రభాతవార్త : గోపాల్దిన్నె గ్రామ అభివృద్ధికి సహకరించండి అని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రిని కోరిన ఆ గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత శనివారం నాడు ఆమె కొల్లాపూర్ లోని మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలుసుకొని గ్రామ అభివృద్ధికి సంబంధించి నటువంటి సమస్యలతో కూడిన మెమొరండా న్ని ఆయనకు ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య వీపనగండ్ల గోపాల్దిన్నె అడ్డరోడు ఏదైతే ఉందో దాన్ని బీటీ రోడ్డు గా మార్చడం కోసం నిధులు మంజూరు చేయాలని వారు ఆయనకు విన్నవించగా ఆ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈమెతో పాటు వనపర్తి సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి జబ్బార్, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొడ్ల బాల్ రెడ్డి కలిసినట్లు ఆమె తెలిపారు.

మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి బొకే అందజేస్తున్న సర్పంచ్ కవిత

వార్తకు స్పందించిన వీపనగండ్ల గ్రామ సర్పంచ్

వీపనగండ్ల జనవరి 10, ప్రభాతవార్త: సమస్యలలో గ్రామాలు నిధుల కొరతతో గ్రామపంచాయతీలు అనే శీర్షికన ఈనెల 8వ తేదీ న వార్త దినపత్రికలలో వచ్చినటువంటి వార్తకు వీపనగండ్ల గ్రామ సర్పంచ్ స్పందించారు. అందులో నిధుల కొరత కారణంగా డ్రైనేజీ సమస్యతో సీసీ రోడ్లపైనే మురికి నీటి బురదతో కాలువలు అన్న అంశముపై వచ్చిన విషయము పాఠకులకు తెలిసింది. దీనిపై స్పందిస్తూ గ్రామపంచాయతీ సిబ్బందితో బిసి కాలనీలోని సిసి రోడ్డుకు ఇరువైపులా ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు సీసీ రోడ్లపై ప్రవహించేటటువంటి దాన్ని రోడ్డుకు ఇరువైపులా మళ్ళించి డ్రైనేజీ కాలువలు తీయించడం జరిగిందని వీపనగండ్ల గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ తెలిపారు గ్రామంలో ఈ సమస్య జటిలంగా ఉందని దాన్ని పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాక గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం వీధిలైట్లు మొదలగు సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

డ్రైనేజీ పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వీపనగండ్ల. జనవరి 10, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన సీఎం రిలీఫ్ పండు రెండు లక్షల 5,500 రూపాయలు పదిమంది బాధితులకు చెక్కుల పంపిణీ చేసినట్లు వీపనగండ్ల సర్పంచ్ మీసాల కవిత తెలిపారు. శనివారం నాడు గ్రామపంచాయతీలో ఈ చెక్కుల పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి గ్రామాలలో అనారోగ్యాలకు గురైనటువంటి వ్యక్తులకు ఈ లిల్లీ పండు నుండి సహాయం అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ రిలీఫ్ ఫండ్ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అందజేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాలలో బాధితులు అనారోగ్యాలకు గురై సొంత ఖర్చులు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నటువంటి వారికి ఈ సహాయనిధి తోడ్పడుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుగని, బాలపీరు, వార్డ్ మెంబర్ పెబ్బేటి మహేష్, సందు రవీందర్ రెడ్డి, మహేష్ నాయుడు, మీసాల నాగయ్య, సగనమోని వెంకటస్వామి, అలియాస్, వైయస్ వెంకట్ రెడ్డి, వంగల శివ తదితరులు పాల్గొన్నారు

చెక్కుల పంపిణీ చేస్తున్న సర్పంచ్ మీసాల పార్వతమ్మ

వడ్డేపల్లి పుర వీధుల్లో వడ్డేపల్లి శ్రీనన్నకి ప్రజల బ్రహ్మరథం..!

రామచంద్ర నగర్ కాలిని ప్రజలతో కలిసి సమస్యలు తెలుసుకున్న శ్రీనన్న

అలంపూర్ జనవరి 10, ప్రభాతవార్త : వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని రామచంద్రనగర్ కాలినిలో 9వ వార్డుల్లో మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు మరియు మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల ఇంటికి వెళ్లి, వారి సమస్యలు విని, అభివృద్ధి ప్రణాళికలు వివరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి మార్పు తీసుకురావాలని తెలిపారు. రోడ్లు, నీటి సరఫరా, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలతో వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి ప్రదంగా మలుస్తాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ప్రజలు ఘనంగా స్వాగతించారు. యువకులు, పెద్ద సంఖ్యలో హాజరై, మద్దతు తెలపడంతో వాతావరణం ఉత్సవ స్ఫూర్తితో నిండింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి చంద్రశేఖర్ గౌడ్ , నాయకులు మరియు వడ్డేపల్లి శ్రీనన్న అభిమానులు, యువకులు మరియు వడ్డేపల్లి మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ కార్యదర్శిగా ఏఈఓ గణేష్

వెల్దండ, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ ఎన్నికలను హైదరాబాదులోని టీఎస్జీవో భవనంలో శనివారం నిర్వహించారు. ఎన్నికలలో మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న బుద్దే గణేష్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర స్పోర్ట్స్ కార్యదర్శిగా ఎన్నికైన ఏఈఓ గణేష్‌ను పలువురు శాలువాలతో అభినందించారు.



ఎన్నికైన ఏఈఓ గణేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

కలెక్టర్ పిల్లలైనా.. కార్మికుని పిల్లలైనా

ఒకే పాఠశాలలో చదవాలి

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లు డైరీల ఆవిష్కరణ

పెండింగ్ డిఏలతో పాటు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

స్థానిక పాఠశాల పరిస్థితులను పట్టించుకోకుండా చేసిన అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజి . సూర్యచంద్ర

డిటిఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త : డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజి సూర్యచంద్ర మాట్లాడుతూ భారత సమాజంలోని ఆర్థిక అసమానతలు, సామాజిక, సాంఘిక అసమానతలు విద్య లోపలికి కూడా ప్రవేశించి విద్యలో ఎన్నో అసమానతలు ప్రబలి వాటితో పాటే అశాస్త్రీయత కూడా విద్యావిధానంలోకి చొరబడ్డదనీ విద్య అనేది వివిధ మేనేజ్మెంట్‌ల కింద విభజించబడి శకలాలుగా మారిపోయిందన్నారు. విద్యలో అసమానతలు అంతరించాలనీ అందరికీ సమానమైన ఉచిత నిర్బంధ విద్య అమల్లోకి రావాలనీ వివిధ మేనేజ్మెంట్ల కింద ముక్కలైన విద్య, ఒకే మేనేజ్మెంట్ కిందకు రావాలనీ కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, కలెక్టర్లు, వారి పిల్లలు ఏ పాఠశాలలో చదువుతారో, ఎలాంటి విద్య అందుతుందో కార్మికుని పిల్లలకు కూలీల పిల్లలకు అలాంటి విద్యనే అందాలనీ తెలియచేయడం జరిగింది. ఉపాధ్యాయులంతా డిటిఎఫ్‌లో చేరాలని సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిస్తున్నా మనీ డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య చంద్ర అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన డిటిఎఫ్ నూతన ఏడాది క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పరందాములు, వై. చంద్రశేఖర్, కురుమూర్తి, శ్రీధర్, కవిత, శ్రీవిద్య, మానస, కురుమూర్తి, పరశురాము, మున్సిపల్ కార్మికులు కిష్టన్న, మారెప్ప, ఆశన్న, వెంకటేష్, తాయప్ప, ఆకాష్, అంజన్ ప్రసాద్, పద్మమ్మ, శంకరమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

డెస్క్ జర్నలిస్టులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపు

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

మహబూబ్‌నగర్ జనవరి 10, ప్రభాతవార్త : వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వస్తాయని ఇందులో ఎవరూ అపోహ చెందాల్సిన అవసరం లేదని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలని పని కట్టుకొని డెస్క్ జర్నలిస్టుల విషయములో దుష్ప్రచారం చేస్తున్నారని డెస్కు జర్నలిస్టులకు ప్రతి సంక్షేమ పథకం వర్తింప చేస్తామని, బస్సు పాసులు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలోనూ వర్తింపజెస్తామని స్పష్టం చేశారు. 60 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన టియుడబ్ల్యూజె యూనియన్ నిరంతరంగా జర్నలిస్టుల పక్షానే పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వానికి కొమ్ము కాసే యూనియన్ కాదని, జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి యూనియన్ అంతిమ లక్ష్యం అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో అతి త్వరలోనే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలోనూ యూనియన్ కట్టుబడి ఉందని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు అక్రిడేషన్లు తప్పనిసరిగా వర్తింప చేస్తామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 252పై కొందరు విష ప్రచారం చేస్తున్నారని, ఈ జీవో వల్ల ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అన్యాయం జరగదని మరోసారి పునరుద్ఘాటించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు సంక్షేమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు. అంతకముందు యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కాటన్ నాగరాజు అధ్యక్షతన జిల్లా తొలి కార్యవర్గ సమావేశం జరిగింది. యూనియన్‌లో పలు తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారి జిల్లెల రఘు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు పవన్ కుమార్ రెడ్డి, భాస్కర రావు, ఐలమోని శేఖర్, గోకులం వెంకటేష్, మెహరాజ్, రవీందర్ గౌడ్, గొడుగు వెంకటయ్య, రాజు గౌడ్, ప్రభాకర్, వేణుచారి, శివ, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధుగౌడ్

అమెరికా ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తోంది : జె.జాన్‌వెస్లీ

నారాయణపేట, జనవరి10, ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సీపీఎంజిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సీపీఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె. జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వెనిజులా మాజీఅధ్యక్షుడు మధురోను అక్రమంగా ఎత్తుకెళ్లడం ఒక సార్వభౌమాధికారం కలిగిన దేశంపై దౌర్జన్యమేనన్నారు. ఉక్రెయిన్-రష్యా పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాలకు అమెరికానే కారణమని ఆరోపించారు. యుద్ధాలను ప్రేరేపించి ఆయుధాల అమ్మకాల ద్వారా బడా కార్పొరేట్లకు లాభాలు చేకూరుస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం, దారిద్రం, ఆకలి పెరుగుతుండగా సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ విధానాలు శాంతిని కాపాడలేవని, అవే అశాంతిని పెంచుతున్నాయని అన్నారు. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రజా తిరుగుబాట్లు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బడా కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు కార్మిక కోడ్ల ద్వారా కార్మిక హక్కులను దెబ్బతీశారని అన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ మాట్లాడుతూ మోడీ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం సమరశీల పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మద్దతుతో ఎన్నికైన నలుగురు సర్పంచులను ఎర్రకండువాలతో సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి జె. జాన్ వెస్లీ

విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

లింగాల, జనవరి 10 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సురక్ష పీపుల్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరానికి 265 మంది రోగులు వచ్చి డాక్టర్లచే చూయించుకున్నారు. వైద్యం చూయించుకున్న వారందరికి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డా. సిహెచ్ చైతన్య, డా. కిరణ్మయి, ఆర్. జ్ఞానేశ్వర్, కె. బాలరాజు, ఎం. జ్యోతి, ఎం సీతారాం, దశరథం, హ్యూమాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, దార్ల కాశన్న తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లచే వైద్యం చేయించుకుంటున్న రోగులు

కలర్‌ఫుల్‌గా న్యూ ఎరా రజతోత్సవ వేడుకలు

- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

- హాజరైన ట్రస్మా రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు,ఎంఈఓ

భూత్పూర్, జనవరి 10, ప్రభాతవార్త : భూత్పూర్ న్యూ ఎరా హైస్కూల్ రజతోత్సవ(సిల్వి్రాడ్)వేడుకలు శనివారం ఎంతో కన్నులపండువగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూధన్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు బి లక్ష్మణ్, ట్రస్మా మహబూబ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు జి వంశీమోహన్ రెడ్డి, భూత్పూర్ మండల విద్యాధికారిణి ఉషారాణి హాజరై చిన్నారుల ప్రదర్శనలను తిలకించి ఎంతో కలర్‌ఫుల్‌గా అలరించిన చిన్నారులను అభినందించి వారికి బహుమతులను పంపిణీచేశారు. పాఠశాలను ఎంతో సమర్థవంతంగా పాతికేళ్లు విజయపథాన నడుపుతున్న స్కూల్ కరస్పాండెంట్ వెంకట్ క్రాంతికుమార్, ఆయన సతీమణి, ప్రిన్సిపాల్ ప్రతిమలను వారు అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూధన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మనుగడ కష్టతరమౌతున్న నేటి రోజుల్లో ఎంతో వ్యయప్రయాసాలు, ఒడుదుడుకులకోర్చి స్కూల్‌ను సమర్థవంతంగా పాతికేళ్లుగా సాధారణ బడ్జెట్ స్కూల్ స్థాయి నుంచి కార్పొరేట్ స్కూల్ స్థాయి తరహాలో నడుపుతున్న న్యూ ఎరా హైస్కూల్ కరస్పాండెంట్ క్రాంతికుమార్ ప్రశంస నీయులు, అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ సౌమ్యుడైన స్కూల్ కరస్పాండెంట్ క్రాంతికుమార్ ట్రస్మాలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ ట్రస్మాలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నా రన్నారు. 150మంది విద్యార్థులతో పాతికేళ్ల క్రితం పాఠశాలను ఆరంభించిన క్రాంతికుమార్ నేడు 900మంది విద్యార్థుల వరకు తీసుకెళ్లి గడిచిన 14ఏళ్లుగా టెన్త్‌క్లాస్‌ను నిర్వహిస్తూ అత్యుత్తమ ఫలితాలను సాధించడంలోకృతక్రుత్యులౌతున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్మా మహబూబ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు జి వంశీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెటూళ్లలో సైతం కార్పొరేట్ లెవల్‌లో పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న న్యూ ఎరా హైస్కూల్ కరస్పాండెంట్ క్రాంతికుమార్ ఎంతో ప్రశంసనీయులన్నారు. ఈ రజతోత్సవ వేడుకలో పాల్గొన్న భూత్పూర్ మండల విద్యాధి. కారిణి ఉషారాణి మాట్లాడుతూ భూత్పూర్ పట్టణ కేంద్రంలోని న్యూ ఎరా హైస్కూల్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వ హిస్తున్నందున కరస్పాండెంట్ వి క్రాంతికుమార్, హెచ్ఎం ప్రతిమలను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. పాఠశాలను సమర్థవంతంగా పాతికేళ్లు నడుపుతూ రజతోత్సవేడుకలు నిర్వహించడం హర్షింపతగ్గ అంశమని పేర్కొన్నారు. ఇంకా ఈ రజితోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొని తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్లు గొడుగు వెంకటయ్య(రాగూర్ మెమోరియల్ స్కూల్), జైదు శ్రీనివాసులు(శ్రీసరస్వతీ విద్యా మందిర్), ఎండి జాకీర్(విద్యాభారతి)తో పాటు జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పలు రకాల ఈవెంట్లు నిర్వహించి, ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారులు నిర్వహించిన నృత్యాలు, ప్రదర్శనలు పలువురిని అలరించాయి.

న్యూ ఎరా రజతోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎంఈఓ ఉషారాణి

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూధన్‌ను సన్మానిస్తున్న న్యూ ఎరా కరస్పాండెంట్ క్రాంతికుమార్

న్యూ ఎరా రజతోత్సవ వేడుకలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కేసరి సముద్రంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. మహిళా మృతదేహం నీటిపైన తేలాడటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలనలు చేపట్టారు. మృతురాలి వయస్సు సుమారు 50 ఏళ్లు వరకు ఉంటుందని అంచనా, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. మృతురాలికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

గుప్తనిధుల కోసం పురాతన విగ్రహం ధ్వంసం

ధ్వంసమైన వీరన్న దేవ విగ్రహం

వెల్దండ, జనవరి 10 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని కుందారం గ్రామ పంచాయతీలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం వీరన్నగడ్డలోని పురాతన వీరన్న దేవ విగ్రహం వద్ద పఠం వేసి నిమ్మకాయలు పెట్టి పసుపు కుంకుమ చల్లి అక్కడ పూజలు నిర్వహించి విగ్రహాన్ని ధ్వంసం చేసి గుప్త నిధుల కోసం తవ్వకాలు నిర్వహించారు. ధ్వంసమైన వీరన్న దేవ విగ్రహాన్ని తండావాసులతో పాటు ఉప సర్పంచ్ అనిత జంగు, గ్రామస్తులు సునీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ సమీపంలోని వ్యవసాయ పొలాల వారు, తండా ప్రజలు పూజించేవారని, గుప్తనిధుల కోసం తవ్వి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రికను విడుదల చేసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, జనవరి 10 ప్రభాతవార్త: వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో వెలిసిన శ్రీ ఈదమ్మ మాంధాత బ్రహ్మోత్సవాలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాల గోడపత్రికను సర్పంచు శ్రీనివాసుతో కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మనాయక్, ఉపసర్పంచ్ కొండలు, గ్రామస్తులు నరసింహ, రమేష్, బాలస్వామి, వెంకటేష్, రమేష్, జగన్‌తో పాటు తదితరులున్నారు.

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్ఐ రామకృష్ణ

వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ఐ రామకృష్ణ

అలంపూర్ జనవరి 10, ప్రభాతవార్త : ఈనెల 12న స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా అలంపూరు పట్టణంలోని వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును ఈ రోజు పట్టణ ఎస్సై రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు , జితేందర్ గౌడ్, విజయ భాస్కర్ , ధర్మరాజు , పెద్ద స్వాములు , లోహిత్ గౌడ్, రజిని బాబు, బలగం నాగరాజు, నరసింహ, హిమ కుమార్, సంజీవ నాయుడు, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

తల్లి వ్యాధి నిరోధక టీకాలు

అమ్మ తల్లీ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

అలంపూర్ జనవరి 10, ప్రభాతవార్త : శనివారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది వడ్డేపల్లి మండలం జిల్లేడుదిన్నెలో 559 గొర్రెలు, 47 మేకలకు మొత్తం 606కు అమ్మ తల్లీ వ్యాధి నిరోధక టీకాలు చేశారు. టీకాలు తప్పకుండ చేయించాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ . స్వరూపరాణి అన్నారు. జీవాల సంరక్షణ ముఖ్యమన్నారు . ఈ సీజన్లో వ్యాధి రాక ముందు జాగ్రత్తగా టీకాలు చేస్తున్నామని తెలిపారు. టీకాల వల్ల వ్యాధి నిరోధక శక్తి లభించి గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉంటాయాన్నారు. వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (వి.ఎల్.ఓ.) వర ప్రసాద్, ఓ. ఎస్.లు రవికిరణ్, వెంకటమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

యంనోనిపల్లి రహదారి గుంతలు పూడ్చివేత

మట్టివేసి గుంతలను పూడ్చివేస్తున్న దృశ్యం

ధన్వాడ, జనవరి 10 ప్రభాతవార్త : ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామ రోడ్డుకి నేషనల్ హైవే-164 నుంచి గున్ముకుల-యమనోనిపల్లి రహదారిపై నెలలుగా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుంతలకు చెక్ పెట్టారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ బోయ నాగేశ్వర్ సమస్యను స్వయంగా గమనించి వెంటనే స్పందించారు. ట్రాక్టర్ సాయంతో మట్టి తీసుకువచ్చి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చివేయించి రహదారిని మరింత సురక్షితంగా మార్చారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన సర్పంచ్‌పై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తున్న బోయ నాగేశ్వర్‌ను గ్రామ పెద్దలు, యువత అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు,బోయ పెద్ద నరసింహులు, యాదప్ప, నరసింహులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సదస్సులో వనపర్తి వాసులకు సత్కారం

శంకర్ గౌడ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

వనపర్తి, జనవరి 10 ప్రభాతవార్త : కొత్త తెలంగాణ చరిత్ర బృందం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి "పునర్ధశనం చరిత్ర సదస్సు"లో పాల్గొని పత్రసమర్పణ చేసిన వనపర్తి వాసులు పలుస శంకర్‌గౌడ్, భైరోజు చంద్రశేఖర్,డా.బైరోజు శ్యాం సుందర్ లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ ఒక సెషన్ సదస్సును నిర్వహించగా ,బైరోజు చంద్ర శేఖర్ "కలువకోలు గ్రామ చరిత్ర శిల్ప సంపద"ను ప్రసంగించగా,డా.బైరోజు శ్యాం సుందర్ "వనపర్తి జిల్లా తూముకుంట గ్రామ చరిత్ర వైవిధ్య శిల్ప సంపద"అనే అంశంపై ప్రసంగించారు.ఈనాటి కార్యక్రమానికి అతిథులుగా తెలంగాణ ప్రభుత్వం వారసత్వశాఖ సంచాలకులు డా.కూతాడి అర్జున్‌రావు,సినీ గేయకవి డా.సుద్దాల అశోక్ తేజ,ప్రఖ్యాత చరిత్రకారులు డా.బండి మురళీధర్ రెడ్డి, కుర్రాజితేంద్రబాబు,మణికొండ వేదకుమార్,డా. సంగనభట్ల నరసయ్య,డా.శ్రీ రామోజుహరగోపాల్,డా.జయధీర్ తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

క్రీడాకారులకు జెర్సీలను అందజేస్తున్న కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ గౌడ్

గండీడ్ జనవరి 10, ప్రభాతవార్త: గండీడ్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గండీడ్ మండలంలోని పెద్దవార్వాల్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు ఈ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దేహదారుఢ్యం కలుగుతాయని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడల పట్ల తనకు ఎంతో ఆసక్తి ఉందని, అందుకే క్రీడాకారులకు తన వంతు సహాయాన్ని అందిస్తానని అన్నారు.టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ఐదు కబడ్డీ జట్ల క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా, తమ వంతు సహాయంగా అవసరమైన మద్దతును అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

టీబి ముక్త్ అభియాన్ శిబిరం విజయవంతం

శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది

గద్వాల, జనవరి 10, ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు పరిధిలోని భీంపురం ఉప కేంద్రంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజు, పిహెచ్‌సి వైద్యాధికారి, డాక్టర్ ఏంజెల్ ఆధ్వర్యంలో టిబి క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని శనివారం గ్రామ సర్పంచ్ గార్ల రఘు ప్రారంభించారు. క్యాంపులో ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల నుంచి,రెండు వారాల మించి దగ్గు,బరువు తగ్గడం, తెమడలో రక్తం, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కలిగిన వారిని శిబిరం నందు పరీక్షించారు. అనుమానిత కేసులను ఎక్స్‌రే ద్వారా పరీక్షించారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలకు టీబీ వ్యాధి గురించి అవగాహన కల్పించారు.సూపర్వైజర్ విజయ భాస్కర్, టీబీనోడల్ అధికారి కృష్ణయ్య,జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేష్, టెక్నీషియన్ ఉదయ్,పంచాయతీ సెక్రెటరీ జగన్నాథరావు, ఏఎన్‌ఎంలు, అరుణోదయ, సరస్వతి, ఎంఎల్ హెచ్‌పీ శిరీష, ఆశాలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన విశిష్ట నోబుల్ పాఠశాల విద్యార్థి

ఎంపికైన విద్యార్థిని యుక్తశ్రీ

గద్వాల జనవరి10, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ పోటీలో విశిష్ట నోబు ల్ విద్యార్థిని ప్రభంజనం సృష్టించారు.కామారెడ్డి జిల్లాలో విద్యానికేతన్ ఉన్నత పాఠశాల నందు జనవరి 7,8,9వతేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శని, ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలో భాగంగా నోబుల్ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని జె.యుక్తశ్రీ అత్యద్భుత ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.జాతీయస్థాయికి ఎంపికై మన జోగులాంబ గద్వాల జిల్లా పేరును,మన విశిష్ట నోబుల్ పాఠశాల కీర్తిని రాష్ట్ర నలుమూలల వ్యాపింప చేసిందని యుక్తశ్రికి పలువురు అభినందనలు తెలిపారు.త్వరలో మన దేశ రాజధాని ఢిల్లీలోజరిగే జాతీయస్థాయి పోటీలో యుక్తశ్రీ పాల్గొంటు న్నట్లు పాలశాలయాజమాన్యం తెలిపారు.ఇంతటిఅద్భుత ప్రదర్శన కనబరచిన విద్యార్థినినిపాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,శ్యామల, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఏఓజయ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉప్పునుంతల తాడురు మార్గంలో దెబ్బతిన్న కల్వర్టు

ఉప్పునుంతల తాడురు మార్గంలో దెబ్బతిన్న కల్వర్టు

ఉప్పునుంతల, జనవరి10 ప్రభాతవార్త: మండల కేంద్రం నుంచి తాడూరు వెళ్ళేమార్గంలో ఉన్న కల్వర్టు దెబ్బతిని పొంచి ఉంది. ఈ మార్గం గుండా వెళ్లే రైతులు,వాహన చోదకులు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారు.ఉప్పునుంతల నుంచి తాడూరుకు ప్రధానరహదారి కావడం, ఉప్పునుంతల కు సమీపంలో ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు కల్వర్టు పూర్తి గా దెబ్బతింది, గత నవంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా కల్వర్టు కింది భాగం పూర్తిగా దెబ్బ తింది. సీసీ రోడ్డు కింద ఉన్న మట్టి, రాళ్లు వరద నీటికి కొట్టుకు పోవడంతో కల్వర్టు లోపల ఖాళీలు ఏర్పడ్డాయి. రక్షణ కోసం నిర్మించిన గోడసైతం కూలిపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ మార్గం మీదుగా నిత్యం వెళ్లే వారు,వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, గ్రామాలకు రాకపోకలు నిర్వహించే వాహన చోదకులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో నన్న భయంతో కల్వర్టు మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, ధాన్యం లోడ్‌తో వేళ్లే లారీల వంటి వాహనాలు కల్వర్టు మీదుగా ప్రయాణిస్తే అది కూలి పోతుందేమోనన్న భయాందోళన మధ్య రాకపోకలు నిర్వహిస్తున్నారు. కల్వర్టు పరిస్థితి పూర్తిగా పైన పటారం లోన లొటారం గా తయారైందని స్థానిక రైతులు వాపోతున్నారు. చిన్నపాటి ప్రమాదమే పెద్ద ప్రమాదానికి దారి తీసేఅవకాశం ఉందని,ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రాణనష్టం భారీ ఎత్తున జరిగే అవకాశం మెండుగా ఉందని చెప్పవచ్చు. ఈ మార్గం తాడూరు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రధాన రహదారిగా ఉండటంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. పంటలను మార్కెట్‌కు తరలించడం, నిత్యావసరాల సరఫరా చేసే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు వెంటనే స్పందించి కల్వర్టు స్థితిని పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టి, రక్షణ గోడను పునర్నిర్మించి, పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని ఈ ప్రాంత రైతులు, ప్రజలు కోరుతున్నారు. అధికారులు నిరక్ష్యం వీడక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టగా తప్పదని హెచ్చరిస్తున్నారు.

రాబోయే ఎన్నికల్లో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలి

◆ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారి పిలుపు



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును సన్మానిస్తున్న బిజెపి నాయకులు

నారాయణ పేట, జనవరి10 ప్రభాతవార్త: రాబోయే రాష్ట్ర కౌన్సిల్, మున్సిపల్ ఎన్నికల్లో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బీజేపీ స్టేట్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల లీగల్ సెల్ కన్వీనర్లు, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు న్యాయవాదులు పాల్గొన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాలతో పార్టీ పల్లెల్లో బలపడిందని నేతలు పేర్కొన్నారు. జనవరి 31న జరగనున్న రాష్ట్ర కౌన్సిల్ ఎన్నికల్లో జాతీయవాద శక్తులను గెలిపించడంలో న్యాయవాదులు ముఖ్య భూమిక వహించాలని చంద్రశేఖర్ తివారి కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియలో పొరపాట్లు జరగకుండాలీగల్ సెల్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆంథోనీ రెడ్డి సూచించారు. సందర్భంగా నారాయణపేట నుంచి హాజరైన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్‌యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ కురుమన్నగౌడ్, న్యాయవాదులు టి. రామచంద్రయ్య, పి. నర్సింహులు యాదవ్‌లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అర్హత పరీక్షకు 750 మంది హాజరు

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న పోటీ సామర్థం, ప్రతిభకు స్పష్టమైన నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందితే జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించగలరనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, వారికి మరింత లోతైన, ఉన్నతమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా, 50 రోజుల పాటు పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ప్రత్యేకంగా రూపొందించిన అకడమిక్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావాతావరణం కల్పించడంతో పాటు, గణితం, సైన్స్, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐఐఐటిలో సీటు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వం పెంపొందడంతో పాటు, మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని గుండా మనోహర్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్న ఆలోచన ఎమ్మెల్యేకు ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని రెండవ పట్టణ సీఐ జియాయుద్దీన్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షను వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సొంబూపాల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

ఉపాధి హక్కును కాలరాస్తున్న బీజేపీ

ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదు

డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చి ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన ఎన్నో చట్టాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని విమర్శించారు. కోవిడ్ సమయంలో ఈ ఉపాధిహామీ పథకం కోట్లాదిమందికి అండగా నిలిచిందన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల గతంలో ప్రజలకు ఏడాదికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ఇప్పుడు వీబీజీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందన్నారు. ఇప్పుడు ఈ చట్టం కింద కేంద్రం ఎంపికచేసిన పంచాయతీల్లో మాత్రమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయంపై కాకుండా ఢిల్లీ నిర్ణయంపై ఆధారపడి ఉంటాయన్నారు. ఉపాధి హామీ చట్టంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం సరికాదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 30 వరకు జిల్లాలోని 423 గ్రామాల్లో పర్యటించి ఈ చట్టాన్ని యాదివిదిగా అమలు చేసేలా గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాది హామీ చట్టంలో జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు తెలియజేయడానికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలో పర్యటనలు. చేస్తారని, అందులో భాగంగా వచ్చే నెల 8న లక్షమందితో మహబూబ్నగర్ నుంచే సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో టిజీ ఎంఎఫ్ సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ మార్, ఎన్ పీ.వెంకటేశ్, దుష్యంత్ రెడ్డి, లింగం నాయక్, సీజే బెనహర్, సాయి బాబా, రాములు యాదవ్, రాజేందర్ రెడ్డి, అజ్మత్‌అలీ, ఫయాజ్, శేఖర్ నాయక్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1,000 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలో అనేక హామీలు ఇచ్చారు తప్ప ఏ ఒక్క పని కూడా సక్రమంగా నిర్వహించే లేదు, నేడు ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో వందల కోట్ల రూపాయలతో నాగర్‌కర్నూల్ జిల్లా పెట్టు బడులకు మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని పట్టణ ప్రజలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు,నిజాముద్దీన్, తీగలసురేంద్ర, బచ్చన్నయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త శేఖర్, పూసల సంతోష్, జంగిటి వేణు, గబ్బి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థంగా తనయుడి టోర్నమెంట్

క్రీడల పట్ల యువకుల్లో మక్కువ పెంచుతున్న భరత్ కుమార్ రెడ్డి

రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త : రాజాపూర్ మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పలపల్లి భరత్ కుమార్ రెడ్డి తన తండ్రి స్వర్గస్తులైన ఉమ్మడి బాలానగర్ మండల సింగిల్ విండో చైర్మన్ ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి జ్ఞాపకార్థంగా గత నాలుగు సంవత్సరాలుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తూ యువకుల్లో క్రీడల పట్ల మక్కువ పెంచేందుకు కృషి చేస్తున్నారు.శనివారం కల్లేపల్లి గ్రామంలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ టోర్న మెంట్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు తో పాటు పలు రకాల ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు భరత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,చందర్ నాయక్, శంకర్ నాయక్,బండ శ్రీనివాసులు, శ్రీనివాసులు, టోర్నమెంట్ ఆర్గనై జర్లు, క్రీడాకారులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహిస్తున్న తనయుడు

ఎంజిఎన్ఆర్ఈజిఏ పేరు మార్పుపై ఉద్యమిస్తాం

◆ జిల్లా డిసిసి అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి

గద్వాల జనవరి 10, ప్రభాతవార్త: జాతీయ ఉపాధి హామీ ఎంజిఎన్ ఆర్‌ఈజిఏ రద్దు సంస్కరణ కాదనీ, పేదలపై యుద్ధం అని పేరు మార్పు పై కేంద్రప్రభుత్వంపై ఉద్యమిస్తాం అని జిల్లా డిసిసి అధ్యక్షుడు మలిచేటి రాజీవ్‌రెడ్డి వ్యక్తం చేశారు.ఈ ప్రజావ్యతిరేక, పేదల వ్యతిరేక బ్లాక్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తుందని అన్నారు. 2026 జనవరి 20 నుండి జనవరి 30 వరకు జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామస్థాయిలోనిరసనలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించబడతాయనీవారు తెలిపారు.బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - 2005ను రద్దు చేసి,దాని స్థానంలో విక్సిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ విబి -జిరామ్‌జి అనే కొత్త చట్టాన్ని తీసుకురావడం పేదల ఉపాధి హక్కును లాక్కోవడమే అని తీవ్రంగా విమర్శించారు. ఏంజిఎన్ఆర్ఈజిఏ ఒక చట్టబద్ధ హక్కుకాగా, కొత్త చట్టం దాన్ని ఒక బడ్జెట్ ఆధారిత కేంద్ర పథకంగా మార్చిందని, ఇది గ్రామీణ పేదల జీవనాధారాలపై నేరుగా చేసిన దాడి అని ఆయన అన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ

భూత్పూర్,జనవరి 10,ప్రభాతవార్త: రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామ పంచాయతీ పదోవార్డు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సర్పంచి హబీబాఫసియోద్దిన్ ఇందిరమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పదోవార్డు సభ్యురాలు షాహిన్‌బేగం,ఒకటోవార్డు సభ్యుడు మిట్టనరేందర్, రెండోవార్డు సభ్యుడు గోపెలక్ష్మినారాయణ,వీఏఓ సల్మా బేగం,కోశాధికారి ఆస్మాఫాతిమాబేగం,ఆశవర్కర్ మిట్ట నందినితో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన సరిత తిరుపతయ్య

మంత్రికి శాలువ కప్పి సన్మానిస్తున్న సరిత తిరుపతయ్య

గద్వాల,జనవరి 10, ప్రభాతవార్త: నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని జెడ్పి మాజీచైర్‌పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.శనివారం హైదరాబాద్‌లో మంత్రి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసిగద్వాల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, మున్సిపాల్ ఎలక్షన్స్ సంబందించిన పలు అంశాల గురించి చర్చించడం జరిగిందనీ సరిత తెలిపారు.వారితో పాటు గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుఅల్వలరాజశేఖర్‌రెడ్డి,గోనుపాడుశ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

బోరును ప్రెషింగ్ చేయిస్తున్న దృశ్యం

రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త: రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో గల శ్రీ హనుమాన్ దేవాలయ ఆవరణలో నీటి సమస్య ఉండడంతో గ్రామ సర్పంచ్ పూజారి శేఖర్ గౌడ్, బోరు ప్రెషింగ్ చేయించి నూతన మోటరు, పైపులైను తన సొంత ఖర్చులతో సమకూర్చి నీటి సమస్యను పరిష్కరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ పూజారి శేఖర్‌దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి నీటి సమస్యను పరిష్కరించారు.దీంతో గ్రామస్తులు, భక్తులు సర్పంచ్ పూజారి శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, ముస్తఫా, ప్రసాద్ చారి, సిరాజ్, బిక్య నాయక్, రవి, లింగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న వనపర్తి జిల్లా ఎస్పీ

అలంపూర్ జనవరి10, ప్రభాతవార్త: అలంపూర్ ఆలయాలను శనివారం వనపర్తి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ డి.సునీత దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం బాల బ్రహ్మేశ్వరస్వామి,జోగులాంబ అమ్మవారినిదర్శించుకున్నారు. ఆలయఅర్చకులు ఆలయవిశిష్టతల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరంతీర్థ ప్రసాదాలుఅందించి ఆశీర్వచన మండపంలో శాలువాతో సత్కరించారు.వీరి వెంటఅలంపూర్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గుండెపోటుతో వలస కూలి మృతి

కృష్ణ, జనవరి 10 ప్రభాతవార్త : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి తెలంగాణకు వచ్చిన వలస కూలీ మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం తంగిడిగి గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కన్మయ్ కర్మకర్ (54) అనే వ్యక్తి ప్రతి ఏటాలాగే ఈ సారి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి నారాయణపేట జిల్లాలోని కృష్ణ మండలానికి వరి నాట్లు వేయడానికి వచ్చారు. రోజులాగానే ఉదయాన్నే ఆరు గంటలకు దినసరి పనులలో భాగంగా బహిర్భూమికి వెళ్తుండగా మార్గం మధ్యలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలగా తోటి కూలీలు వైద్యశాలకు తీసుకెళ్లడానికి ప్